బంజారాకాలనీలో మ్యాన్‌హోల్స్ ధ్వంసం

ధ్వంసమైన మ్యాన్‌హోల్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, మే 31 : హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని బంజారాకాలనీలో పలు చోట్ల భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ ధ్వంసమయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి కాలనీలో పర్యటించి ధ్వంసమైన మ్యాన్‌హోల్స్‌ను పరిశీలించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఆయన వెంటా జాంజా నాయక్, బాలు నాయక్, భరత్ నాయక్, చిరంజీవి నాయక్, తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మన్సూరాబాద్, మే 31: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన మొటాటి నర్సింహారెడ్డి కూలీ పని చేస్తుంటాడు. నర్సింహారెడ్డికి నెల రోజుల క్రితం నాగరాజు (40 నుంచి 45 సంవత్సరాల వయస్సు) పరిచయం అయ్యాడు. తనకు ఏదైనా పని చూపాలని కోరాడు. నర్సింహారెడ్డి తనతో నాగరాజును కూలీ పనికి తీసుకెళ్లే వాడు. పని దొరకని సమయంలో నాగరాజు భిక్షాటన చేస్తూ ఫుట్‌పాత్‌లపై పడు కునేవాడు. నాగరాజు స్వస్థలంతో పాటు అతడి కుటుంబసభ్యుల వివరాలు పలుమార్లు నర్సింహారెడ్డి అడిగినప్పటికీ సమాచారం ఇవ్వలేదు. కొన్ని రోజులుగా నాగరాజు ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. డాక్టర్స్‌కాలనీలోని ప్రజాటవర్స్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం 12:40 గంటల సమయంలో నాగరాజు మృతిచెందినట్లు నర్సింహారెడ్డికి సమాచారం వచ్చింది. సరైన ఆహారం లేకపోవడంతో పాటు మద్యానికి బానిసగా మారడం వలన ఆరోగ్యం క్షీణించి నాగరాజు మృతి చెంది ఉంటాడని నర్సింహారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ , మే 31: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ద కాలం అవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకలను విజయవంతం చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుమేరకు జూన్ 1వ తేదీన సాయంత్రం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గన్‌పార్క్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్ వరకు నిర్వహించే అమరజ్యోతి ర్యాలీకి ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పదకొండు డివిజన్ల పార్టీ శ్రేణులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రావాలని, అక్కడి నుంచి గన్‌పార్కుకు కలిసి ర్యాలీగా వెళ్తామని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. ర్యాలీ కోసం బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు , పార్టీ అధ్యక్షుడు, కార్యవర్గం, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, పార్టీ అన్ని అనుబంధ కమిటీల ప్రతినిధులు తరలిరావాలని కోరారు.

అమరజ్యోతి ర్యాలీకి తరలి రండి

సైదాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం సాయంత్రం ఐదు గంటలకు పబ్లిక్ గార్డెన్ నుంచి అమరవీరుల స్థూపం (గన్‌పార్క్)వరకు నిర్వహించే అమర జ్యోతి ర్యాలీకి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి కోరారు. ఈ క్యాండిల్ ర్యాలీకి తెలంగాణ ఉద్యమ రథసారధి, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనే ర్యాలీలో పాల్గొని అమరవీరులకు నివాళులర్పించడం జరుగుతుందని, అందుకోసం యాకుత్‌పురా నియోజకవర్గానికి చెందిన సీనియర్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్య లో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

పదేండ్లలో ఎంతో అభివృద్ధి

కందుకూరు: రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని మహేశ్వరం మార్కెట్ యార్డు మాజీ డైరెక్టరు సామ ప్రకాశ్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చారని పేర్కొన్నారు. పదేండ్లు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ ఆనవాళ్లను లేకుండా చేయాలని చూస్తుందని పేర్కొన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహించడానికి మాజీ సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారని చెప్పారు. ఆయన పిలుపు మేరకు 1,2,3 తేదీల్లో నిర్వహించే ఉత్సవాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కలుషిత నీటి సమస్యను పరిష్కరించండి

సన్‌షైన్ కాలనీలో కలుషిత నీటి సమస్యను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బలాల

సైదాబాద్, మే 31 : సైదాబాద్ డివిజన్ పరిధిలోని సన్‌షైన్ కాలనీ నుంచి సాయిరాం కాలనీకు వెళ్లే ప్రధాన సీవరేజీ పైప్‌లైన్ చౌక్‌ను శుక్రవారం మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పరిశీలించారు. కాలనీలో కలుషిత నీటి సరఫరాను, మురుగు నీటి సమస్యను శాశ్వతంగా తొలగించటానికి జల మండలి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కలుషిత నీటికి గల కారణాలను పరిశీలించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా పైప్‌లైన్లలలో వ్యర్థాలు, పూడికను పూర్తిగా తొలగించి, వర్షాకాలంలో వరదనీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలనీవాసులు స్థానికంగా ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సన్‌షైన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శి మతీన్, అబ్దుల్ వహీద్, షేక్ రషీద్, నర్సింహా, సాయి కిరణ్, జలమండలి వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహర్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పైపులైన్ పనులు పూర్తి చేయాలి

డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్, నాయకులు

ఎల్బీనగర్ , మే 31: కొత్తపేట పాత గ్రామం నుంచి గురు మందిర్ వరకు నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పనులను కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ శనివారం పరిశీలించారు. పాత గ్రామం మొదలుకుని గురు మందిర్ వరకు నిత్యం డ్రైనేజీ పొంగడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నూతన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులకు చెక్ పెట్టాలని కార్పొరేటర్ పవన్‌కుమార్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు పిల్లి గోపాల్ యాదవ్, కృష్ణ యాదవ్, మధుయాదవ్, రాజు, నాయకులు అశ్విన్ సింగ్, కొత్త తిరుమల్, వెంకట్‌రెడ్డి, తోట మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు

విద్యార్థిని ప్రణవిని అభినందిస్తున్న కలెక్టర్ శశాంక

కందుకూరు, మే 31 : చదువులో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మండల పరిధిలోని నేదునూరు గ్రామానికి చెందిన నగేశ్ కూతురు పొలెమోని ప్రణవి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇటీవల ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో 10జీపీఏ సాధించగా ఆమెకు ప్రతిభ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి దండ్రులు కన్న కళలను నెరవేర్చాలని కోరారు. విద్యలో రాణించిన వారిని ప్రభుత్వం గుర్తించి ఆదరిస్తుందని తెలిపారు. విద్యార్థులు బట్టి చదువులకు స్వస్తి చెప్పి ఇష్టపడి చదువుకోవాలని పేర్కొన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. బాలుర కన్న బాలికలు మంచి ఫలితాలు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారులతో పాటు మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

రాంరెడ్డిని సన్మానిస్తున్న మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు జగదీశ్‌యాదవ్

మన్సూరాబాద్, మే 31: పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమకు ప్రావీణ్యం ఉన్న రంగంలో సేవలు అందించేందుకు ముందుకు రావాలని మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోచబోయిన జగదీశ్‌యాదవ్ తెలిపారు. మన్సూరాబాద్‌కు చెందిన రాంరెడ్డి 36 సంవత్సరాలుగా ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కుషాయిగూడ డిపోలో ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేస్తూ ఇటీవల ఆయన పదవీ విరమణ చేశాడు. పదవీ విరమణ చేసిన రాంరెడ్డితో పాటు ఆయన సతీమణి ధనమ్మను శుక్రవారం మన్సూరాబాద్, కాస్మోపాలిటన్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోచబోయిన జగదీశ్‌యాదవ్ మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన రాంరెడ్డిని కాలనీ అభివృద్ధిలో భాగస్వాములను చేస్తామని తెలిపారు. సుధాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, కేశవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, గోపినాయక్, బుచ్చిరెడ్డి, చిన్నయాదవ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, మే 31 : సమతపూరి, కమలనగర్, హరిపురి కాలనీ, రాక్‌టౌన్, హుడా సాయినగర్, శివపార్వతి, దేశ్‌ముఖ్ కాలనీ, విద్యుత్‌నగర్, యాదవ్‌నగర్, ఇందూ అరణ్య అపార్ట్‌మెంట్స్, మన్సూరాబాద్, ఆంధ్రకేసరి నగర్, విజయపురి 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ రామకృష్ణ తెలిపారు. సమతపురి ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 11:30 వరకు సమతపురి కాలనీ, ఓల్డ్ సమతపురి కాలనీ పరిసర ప్రాంతాలు, కమలానగర్ పరిధిలో సరస్వతి నగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, కమలానగర్, వివేకానందనగర్, క్రిష్ణానగర్, సిరినగర్ కాలనీ పరిసర ప్రాంతాలు, హరిపురి ఫీడర్ పరిధిలో హరిపురి కాలనీ, ఎన్టీఆర్‌నగర్ లాస్ట్ బస్టాప్, సాయిబాబానగర్, న్యూ హరిపురి కాలనీ పరిసర ప్రాంతాలు, రాక్‌టౌన్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు అయ్యప్ప కాలనీ, లలితానగర్, మల్లికార్జున్‌నగర్, రాఘవేంద్రనగర్, గణేశ్‌నగర్, అరుణోదయ కాలనీ రోడ్డు నెం.1టూ5, హుడాసాయినగర్ ఫీడర్ పరిధిలో జడ్జస్ కాలనీ, విజయశ్రీ కాలనీ, వివేకానందనగర్, శారద ఎస్టేట్ పరిసర ప్రాంతాలు, శివపార్వతి ఫీడర్ పరిధిలో తెలంగాణనగర్, వై జంక్షన్, హుడా లేఅవుట్, శ్రీరామనగర్, ఆర్‌జీకే పరిసర ప్రాంతాలు, దేశ్‌ముఖ్ కాలనీ ఫీడర్ పరిధిలో దేశ్‌ముక్‌కాలనీ, రామకృష్ణాపురం, ముదిరాజ్ కాలనీ, ఛత్రపతిశివాజీ కాలనీ పరిసర ప్రాంతాలు, విద్యుత్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు లక్ష్మీనగర్, ఎస్‌బీఐ కాలనీ, ఓమ్ని హాస్పిటల్, కొత్తపేట ప్రధాన రహదారి పరిసర ప్రాంతాలు, శారదనగర్ ఫీడర్ పరిధిలో బాపూనగర్, కోదండరామ్‌నగర్, శారదానగర్, రెడ్డి బ్రదర్స్, ఓల్డ్ సరూర్‌నగర్, త్యాగరాయనగర్, సీసలబస్తీ పరిసర ప్రాంతాలు, యాదవనగర్ ఫీడర్ పరిధిలో అల్కాపురి పార్కు, సాయిబాబాదేవాలయం, శారదంబాదేవాలయం, అల్కాపురి ఎస్సార్ రోడ్డు, యాదవనగర్, ఈస్ట్‌యాదవ్‌నగర్ పరిసర ప్రాంతాలు, ఇందూ అరణ్యఅపార్ట్‌మెంట్స్ ఫీడర్ పరిధిలో ఇందూ అరణ్య అపార్ట్‌మెంట్స్, తిరుమల ఎన్‌క్లేవ్ పరిసర ప్రాంతాలు, మన్సూరాబాద్ ఫీడర్ పరిధిలో మన్సూరాబాద్, భవానీనగర్, మధురానగర్, అనితనగర్, మల్లికార్జున్‌నగర్, వివేకానందనగర్ పరిసర ప్రాంతాలు, గణేశ్‌నగర్ ఫీడర్ పరిధిలో సర్వే నెం.100, 78, రత్న కాలనీ, ఇష్టకామేశ్వరి దేవాలయం, గణేశ్‌నగర్, కుంట్లూరు, నారాయణ కళాశాల, ప్రజయ్ గుల్‌మార్ పరిసర ప్రాంతాలు, ఆంధ్రకేసరినగర్ ఫీడర్ పరిధిలో ఆంధ్రకేసరినగర్, కమలానగర్, భూలక్ష్మీనగర్ పరిసర ప్రాంతాలు, విజయపురి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3గంటల నుంచి 4గంటల వరకు విజయపురి కాలనీ, లక్ష్మీనగర్, ఎస్‌బీఐ కాలనీ, టెలిఫోన్ కాలనీ రోడ్డు నెం.1, కొత్తపేట ప్రధాన రహదారి, రిలయన్స్ వెనుక పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో..

సైదాబాద్ : వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను విద్యుత్ మరమ్మతుల కోసం శనివారం ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ సైదాబాద్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10. 30 గంటల నుంచి 1 గంట వరకు, 11కేవీ ఆనంద్‌నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 . 30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11కేవీ గంజ్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 . 30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు,11కేవీ హనుమాన్ టెంపుల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 .30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11కేవీ ముంతాజ్ కాలేజ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 . 30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11కేవీ నూర్‌ఖాన్ బజార్ ఫీడర్ పరిధిలో ఉదయం 10. 30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ కోమటివాడి, 11కేవీ జాఫ్రీ హాస్పిటల్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2. 30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ఆయా ప్రాంతాలతోపాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

చింతలకుంటలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మహ్మద్

ఆర్కేపురం, మే 31 : చేవెళ్ల ఎంపీగా గడ్డం రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొంది, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకుడు ఎస్.కె.మహ్మద్ ఆధ్వర్యంలో చింతలకుంటలోని సయ్యద్ ఖాజా సవాలీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి 51 కొబ్బరికాయకులు కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజిత్‌రెడ్డి ఎంపీగా భారీ మెజార్టీతో గెలుపొందాలని ఆయన ఆకాంక్షించారు. మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అనతి కాలంలోనే అమలు చేసి చూపిందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. పది సంవత్సరాల బీజేపీ ప్రభుత్వంలో దేశం అన్ని రంగాల్లో వెనుకపడిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.నాసర్ అలీ ఉన్నారు.

అన్నదానం

చిక్కడపల్లి, మే 31: సూపర్‌స్టార్ కృష్ణ, మహేశ్‌బాబు సేన ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సుదర్శన్ 35 ఎంఎం థియేటర్‌లో కృష్ణ జయంతి సందర్భంగా ఆల్ ఇండి యా అధ్యక్షుడు దిడ్డి రాంబాబు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అభిమానులు మల్లేశ్, చందురెడ్డి పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

మన్సూరాబాద్, మే 31: గడ్డిఅన్నారం లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ ఆధ్వర్యంలో శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి ప్రగతినగర్ కాలనీలోని ఆదర్శ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉచిత వైద్య శిబిరాన్ని ఆదర్శ సీనియన్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరారెడ్డి, ప్రధానకార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి బ్రహ్మయ్య, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ డైరెక్టర్ డాక్టర్ జీపీ ప్రసాద్ ప్రారంభించారు. కీళ్ల నొప్పులు, అస్తమా, షుగర్‌తో పాటు పలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రజలు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సందర్శించారు. సుమారు 60 మంది ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ క్రిస్ ఆంటోని, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ కార్తికేశ్వరి పాల్గొన్నారు.

వరదనీరు సాఫీగా వెళ్లేందుకు..

డా.హేమలత, ఏఈ విఘ్నేశ్వరితో కలిసి వ్యర్థాలను తొలగించే పనులు పరిశీలించారు. – అంబర్‌పేట, మే 31

హుస్సేన్‌సాగర్ సర్‌ప్లస్ నాలాలో వరదనీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నట్లు జీహెచ్ఎంసీ అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్ తెలిపారు. శుక్రవారం సర్కిల్ పరిధిలోకి వచ్చే హుస్సేన్‌సాగర్ సర్‌ప్లస్ నాలా ప్రాంతాలైన గోల్నాక కమేళా బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో డీఈ రఘు, ఏఎంఓహెచ్ యంలో శుక్రవారం అందజేశారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్‌రావు, పవన్‌కుమార్,చాంద్‌పాష,సూరంశంకర్,పాపిరెడ్డి,ఆనంద్, టోని తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యానికి సీఎంఆర్ఎఫ్ దోహదం

రామంతాపూర్ : రోగులకు మెరుగైన వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం రామంతాపూర్ డివిజన్ బాలాజీనగర్‌కు చెందిన మల్లేశ్ యాదవ్‌కు సీఎం సహాయం నిధి నుంచి మంజూరైన లక్షా యాభై వేల రూపాయల ఎల్ఓసీ పత్రాన్ని ఆయనకు క్యాంపు కార్యాల

కృంగిన మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు

మ్యాన్‌హోల్ నిర్మాణ పనులను చేపడుతున్న జలమండలి అధికారులు

కవాడిగూడ, మే 31: భోలక్‌పూర్ డివిజన్ పద్మశాలీ కాలనీ ప్రధానరోడ్డులో మూడు రోజుల క్రితం మ్యాన్‌హోల్ కృంగిపోవడంతో మురుగునీరు ఇండ్లలోకి చేరింది. భోలక్‌పూర్ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు ఉమాకాంత్ ముదిరాజ్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు సమస్య వివరించడంతో జలమండలి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. శుక్రవారం జలమండలి జనరల్ మేనేజర్ రామకృష్ణ, డీజీఎం కార్తిక్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని యంత్రాల సాయంతో మ్యాన్‌హోల్ వద్ద తవ్వి నూతన పైపులైన్ ఏర్పాటు వేశారు. సమస్య పరిష్కారానికి సహకరించిన ఉమాకాంత్ ముదిరాజ్, జీఎం రామకృష్ణ, డీజీఎం కార్తిక్ రెడ్డి, సెక్షన్ మేనేజర్ ప్రసాద్ బాబును స్థానికులు సన్మానించారు.

హనుమాన్ జయంతిని విజయవంతం చేయాలి

హనుమాన్ జయంతి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న హనుమాన్ యువసేన సభ్యులు

ఎల్బీనగర్ , మే 31: హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీన హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని యువసేన అధ్యక్షుడు బొల్గం యషేపాల్ గౌడ్ తెలిపారు. మోహన్‌నగర్‌లో శుక్రవారం హనుమాన్ జయంతి కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో ప్రతియేటా హనుమాన్ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా మోహన్‌నగర్‌లోని బీజేపీ కార్యాలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో హనుమాన్ యువసేన నాయకులు కిరణ్‌కుమార్, వినోద్‌కుమార్, వెంకటేశ్, సంప్రిత, తరుణ్, అశోక్, విష్ణు, యశ్వంత్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై డ్రైనేజీ పరుగు..

కాచిగూడ, మే 31 : కాచిగూడ డివిజన్ నింబోలిఅడ్డాలో నెల రోజులుగా రోడ్డుపైనే డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతున్నా జలమండలి అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు తెలిపారు. దీంతో ఆ దారిగుండా వెళ్లే వాహనదారులకు దుర్వాసన వ్యాపించి అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. రోడ్డు పైనే డ్రైనేజీ పార్లుతుండటంతో పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జగ్గుయాదవ్ లైన్‌లో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

యువత సన్మార్గంలో నడవాలి

కవాడిగూడ: యువత సన్మార్గంలో నడవాలని ప్రొగ్రెసీవ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ హిప్పో పద్మా కమలాకర్, లయన్ జి. కృష్ణవేణి అన్నారు. పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని గోషాల వద్ద గల మోతీలాల్ నెహ్రూనగర్‌లో అంగన్‌వాడీ పిల్లలకు అవగాహన కల్పించారు. డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఫౌండర్ సెక్రెటరీ కే సాయిబాబా రెండు క్రికెట్, షటిల్, బాల్ బ్యాడ్మింటన్ కిట్లు, పుస్తకాలు, బహుమతులు అందజేశారు.

PUBLIC NOTICE

General public is hereby informed that my client Sri Balagani Balraju has lost his Original Link Deed, i.e., Regd. Sale Deed bearing Doc.No. 4482/1986, Dt. 19-08-1986, executed by S.Shankariah & others rep. by their GPA Holder S.Shankaraiah favoring T.Ashoknath of SRO, Hayathnagar, R.R. District relating to Plot No. 15, adm. 267 Sq.yds. in Sy.No. 131, Sahebnagar Kalan(V), Hayathnagar (M), R.R. District, Near Red Tank, Vanasthalipuram Bus Stop, Hyderabad on 20-5-2024 and not traced despite his best personal efforts. Hence anyone, who finds that Original Deed is hereby requested to handover the same to the undersigned and receive suitable remuneration.

KVCMS SARMA, Advocate
#5-77/6, Road No. 3,
Teachers Guild Colony,
Gurramguda, Sagar Road,
Hyderabad-501 510,
Cont.: 9848081992.

కాలనీల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఈసీ